క్లుప్తంగా

అమూల్ పాడి రైతులకు రుణాలు



అమూల్ పాడి రైతులకు రుణం అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : అమూల్ సేవలను మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు పిలుపునిచ్చారు. మల్లవరం పంచాయతీ పరిధిలోని అమూల్ పాడి రైతులకు మునగపాక పీఏసీఎస్ ద్వారా రూ.45 వేల వంతున 16 మందికి రూ.7.20 లక్షలను ఆయన బుధవారం రుణంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలబడేందుకు అమూల్ పాల కేంద్రాలు దోహదపడతాయన్నారు. మెరుగైన పాలసార కలిగిన పశువులను కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

స్వచ్ఛత పాటించండి

కోటవురట్ల : స్వచ్ఛ గ్రామం కోసం ప్రతి ఒక్కరూ దోహదపడాలని సర్పంచ్ పైల శ్రీదేవి మంగా ఇందిర భవానీ పిలుపునిచ్చారు. గ్రామంలో చెత్త సేకరణకు గ్రీన్ అంబాసిడర్లు వీధుల్లోకి వచ్చినపుడు తడి-పొడి చెత్తలను వేర్వేరుగా అందించాలని, దోమల వ్యాప్తితో వ్యాధులు ప్రబలుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు



దిమిలిలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు

రాంబిల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు చోట్ల భక్తులు బొమ్మలకొలువులు ఏర్పాటు చేస్తున్నారు. దిమిలిలో కె.గాయత్రి తమ స్వగృహంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ బొమ్మలకొలువు ఎంతో ఆకట్టుకుంటుంది. బుధవారం ఇక్కడ లలితా పారాయణం నిర్వహించారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

రాంబిల్లి: మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ జి. శిరీష అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కె.ఎస్. కొండలరావు అన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

శాకంబరిగా దుర్గమ్మ



ఆకట్టుకున్న కూరగాయల అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు

మునగపాక : మూలపేటలో దుర్గాదేవి అమ్మవారు బుధవారం శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. పలు చోట్ల దుర్గాదేవి అమ్మవారి పీఠాల వద్ద భారీ అన్న సమారాధనలు నిర్వహించారు. భక్తులు అన్న సమారాధనలకు హాజరై దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.

పూడిమడక పంచాయతీకి కుర్చీల వితరణ



పూడిమడక పంచాయితీకి సమకూర్చిన కుర్చీలు

అచ్యుతాపురం (అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని పూడిమడక పంచాయతీకి అచ్యుతాపురం సెజ్‌లోని ఇంరీస్ కంపెనీ 150 కుర్చీలు, రెండు టేబుల్స్ అందించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కుర్చీలను సర్పంచ్ చేపల సుహాసినికి బుధవారం కంపెనీ ప్రతినిధులు అందజేశారు. హెచ్ఆర్ మేనేజర్ యోగానంద్ పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శంగా ఆరోగ్య సురక్ష



అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



ఉద్దండపురంలో జరిగిన వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



మండల వైద్యాధికారి మురళీకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



కొప్పుగొండుపాలెం వైద్య శిబిరంలో పోషకాహార ప్రదర్శన

మునగపాక : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు పేర్కొన్నారు. పాటిపల్లి సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. విభాగాల వారీగా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. దేశంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సర్పంచ్ తాతాజీ, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఉప సర్పంచ్ సాయివర్రం, మాజీ సర్పంచ్ కనకప్పారావు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాండ్రేగుల జగన్, పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీరామమూర్తి, ఎంపీడీవో మన్మథరావు, వైద్యాధికారి విమలగిరి పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన వంటకాలను ఆయన రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

నక్కపల్లి : పేదల ఆరోగ్యానికి జగనన్న ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోందని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన ఉద్దండపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల చెంతకే వైద్య బృందాలను టెక్నీషియన్‌లను తీసుకువచ్చి వైద్య సేవలు అందిస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గొడిచర్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి 600 మందికి పైగా రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. వైద్యాధికారులు డాక్టర్ మురళీకృష్ణారెడ్డి, సుకన్య, వంశీకృష్ణ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలు కూడా చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది పోషకాహార పదార్థాలను చేసి ప్రదర్శించారు. రక్తహీనతతో బాధపడేవారు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు మణిరాజు, పొడగట్ల పాపారావు, సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ సభ్యుడు బచ్చలరాజు, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పరిపాలనాధికారి సీతారామరాజు, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహమూర్తి, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి పాల్గొన్నారు.

వైద్యాధికారికి సత్కారం

నక్కపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అన్ని సచివాలయాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో అలుపెరుగని వైద్యసేవలు అందిస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ జి.మురళీకృష్ణారెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. బుధవారం ఉద్దండపురంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎఫ్‌యుఐడీసీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు మణిరాజు, పాపారావు ఆధ్వర్యంలో మురళీకృష్ణారెడ్డిని సన్మానించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సహచర సిబ్బంది సహకారం వల్లే మండలంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని మురళీకృష్ణారెడ్డి తెలిపారు.

కొప్పుగొండుపాలెంలో...

రాంబిల్లి: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఆరోగ్య ధీమా దక్కుతుందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. కొప్పుగొండుపాలెంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు . ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్, సచివాలయ మండల కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

430 మందికి వైద్య పరీక్షలు

పాయకరావుపేట : మండలంలో గల పాల్తేరు శివారు గ్రామమైన అంకంపేట గ్రామంలో 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శ్రీరాంపురం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ తులసీ నవీన, మంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ జి.స్వరాజ్యం రోగులకు సాధారణ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. డాక్టర్ వంశీ, డాక్టర్ కృష్ణన్ కంటి, కీళ్ల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో ఎ.సాంబశివరావు పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు సందర్శించారు. పాల్తేరు సర్పంచ్ గోసల కృష్ణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ ధనిశెట్టి బుజ్జి, వెంకటసూరి పాల్గొన్నారు.

కోటవురట్ల : ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు అన్నారు. లింగాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరానికి మంచి స్పందన వచ్చింది. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ ఆకట్టుకుంది. స్థానిక వైద్య సిబ్బందితో పాటు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. శిబిరంలో 405 మంది రోగులను పరీక్షించి మందులు అందజేయడం జరిగిందని, ప్రత్యేక వైద్య నిపుణులు 140 మందికి, కంటి వైద్య నిపుణులు 146 మందికి పరీక్షలు చేసినట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ శిబిరంలో సర్పంచ్ గంగారత్నం, ఎంపీటీసీ సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు రుత్తల గోవిందు, రమణ, వైద్యాధికారి సుదీప్ పాల్గొన్నారు.

ఉప్పరాపల్లిలో...

ఎస్.రాయవరం : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష అని జెడ్పీటీసీ కాకర దేవి అన్నారు. మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఉప్పరాపల్లి గ్రామ జెడ్పీ పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా పేదలకు వైద్యం అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ శిబిరానికి 383 మంది హాజరు కాగా వారికి వైద్యులు ఎస్.వాసంతి, షాబానం, ఎ.జయలక్ష్మి, వైదేహి, వెంకటరావు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయకుమార్, ఎంఈవో మూర్తి, సర్పంచ్‌లు సేనాపతి శ్రీరాములు, కొప్పిసెట్టి సత్యం పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



నునపర్తి జగనన్న సురక్ష శిబిరం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని నునపర్తి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు.శిబిరాన్ని ఎమ్మెల్యే రమణ మూర్తిరాజు చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. స్టాల్స్ సందర్శించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, నునపర్తి సర్పంచ్ అనురాధ, దుప్పుతూరు సర్పంచ్ దేశంశెట్టి శంకర్‌రావు, కో-ఆప్షన్ జెడ్పీ సభ్యుడు సర్మాల కుమార్, మండల పార్టీ నాయకుడు కోన బుజ్జి పాల్గొన్నారు.



అంకంపేటలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



లింగాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో బీపీ చెక్ చేయిస్తున్న సర్పంచ్



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

గ్రామాలాభివృద్ధే ధ్యేయం



పాటిపల్లిలో సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



పాటిపల్లిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : గ్రామాలాభివృద్ధే ధ్యేయంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. పాటిపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, ఎంపీటీసీ ఇల్లా శిరీష, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరిలో తెగుళ్లపై అప్రమత్తం



రామారాయుడుపాలెంలో రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

యలమంచిలి : వరిలో యాజమాన్య పద్ధతులు ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ రమణమూర్తి అన్నారు. బుధవారం యలమంచిలి పట్టణ, రామారాయుడుపాలెం, కొత్తపాలెంలో వరి పొలాలను ఆయన శాస్త్రవేత్తల బృందంతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ వరిలో ఆకులు పసుపుగా మారుతున్నాయని, వీటికి పొటాష్ 15 కేజీలు ఎరువులు తప్పనిసరిగా వాడాలని, అలాగే వరిలో ఆకుముడత ఉధృతంగా ఉందని, దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటిలో పిచికారి చేసుకోవాలని సూచించారు. వరిలో పొడ తెగులు లక్షణాలు గమనించి నివారణకు హెక్సాకొనజాల్ 400 మిల్లీలీటర్లు లేదా ప్రాపికోనోజాల్ 200 మిల్లీలీటర్లు ఎకరానికి నీటిలో కలిపి చల్లాలని సూచించారు. కొన్ని వరి పొలాల్లో సుడి దోమ ప్రారంభం అవుతుందని, దీని నివారణకు రైతులు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి లేదా పైమెట్రిజన్ 0.6 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. మండలంలో యలమంచిలి, కృష్ణాపురం, ఏటికొప్పాక రైతు భరోసా కేంద్రాల్లో పొటాష్ ఎరువు అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి మోహనరావు కోరారు. తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.ఎం.శిరీష, అనకాపల్లి వ్యవసాయాధికారి విజేత, యలమంచిలి వ్యవసాయ ఉప సంచాలకులు రవి ప్రకాష్ పాల్గొన్నారు.

ఆటో మోటార్ వాహన కార్మికుల వినతి



తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

యలమంచిలి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో మోటార్ వాహనాల కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆటో మోటార్ వాహనాల వర్కర్స్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఆటో మోటార్ వాహనాల కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని, ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం జారీ చేసిన పెనాల్టీలు జీవో నంబర్ 21, 31లను రద్దు చేయాలని, పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించి, థర్డ్ పార్టీ ఇన్సూరెన్సు, రోడ్డు ట్యాక్స్, టోల్ ప్లాజా ఫీజులు 30 శాతం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమళ్ల నాగు, కొఠారు తాతాజీ, బంగారు అప్పలనాయుడు, విశ్వనాథం, నగిరెడ్డి శివ పాల్గొన్నారు.

రహదారిలో వాహనాల నిలిపివేతపై ఫిర్యాదు



ఆస్పత్రికి వెళ్లే రోడ్డుపై నిలిపిన వాహనాలు

బుచ్చెయ్యపేట: రోడ్డుపై ఇష్టారాజ్యంగా వాహనాలు నిలిపి, ట్రాఫిక్ ఇక్కట్లకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా బుచ్చెయ్యపేట పంచాయతీ కార్యదర్శికి జ్యోతికి గ్రామస్తులు బుధవారం ఫిర్యాదు చేశారు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారిపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో కోఆపరేటివ్ భవనం జంక్షన్ వైఎస్సార్ విగ్రహం దిమ్మ నుంచి తహసీల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లే దారిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రెండు రోజుల క్రితం రోడ్డుపై సిమెంట్ లారీలు అడ్డంగా ఉండడంతో 108 అంబులెన్స్ అరగంటపాటు నిలిచిపోయింది. రోడ్డుపై వాహనాలను నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యుత్ గ్రీవెన్స్‌లో 7500 సమస్యల పరిష్కారం



ప్రజా వేదికలో మాట్లాడుతున్న ఫోరమ్ ప్రతినిధులు

పాయకరావుపేట : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఇంత వరకు 7500 కేసులు పరిష్కరించడం జరిగిందని, విద్యుత్ కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరమ్ చైర్మన్ బి.సత్యనారాయణ అన్నారు. పట్టణంలో గల విద్యుత్ శాఖ సబ్‌స్టేషన్‌లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతవరకు 7500 సమస్యలు పరిష్కరించినట్టు ఫోరమ్ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుత సంవత్సరం జనవరి నుంచి ఇంతవరకు 359 కేసులు పరిష్కరించగా, 87 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.అనంతరం వేదిక వద్దకు హాజరైన వినియోగదారుల సమస్యలపై చర్చించి, విద్యుత్ శాఖ అధికారులకు సూచనలు అందించారు.

నేడు తెరువుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధి తెరువుపల్లి గ్రామంలో గురువారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరం వినియోగించుకుని వైద్యుల సలహాలు పొందాలని కోరారు.

నాగులాపల్లిలో..

మునగపాక: మండలంలోని నాగులాపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వం ఆసరా

మండలంలో ఆరు గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లల విడుదల



మేడిచర్ల రాజుచెరువులో చేపపిల్లల్ని వేస్తున్న అనురాధ, జగన్‌మోహన్

కె.కోటపాడు: మత్స్యకారులు ఆర్థికంగా అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. మండలంలోని మేడిచర్ల గ్రామం రాజుచెరువులో బుధవారం చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయితీపై మత్స్యశాఖ అందిస్తున్న చేపపిల్లల్ని చెరువుల్లో వదిలినట్లు పేర్కొన్నారు. నర్సీపట్నం డివిజన్ మత్స్యశాఖ అభివృద్ధి అధికారి నాగమణి మాట్లాడుతూ మండలంలోని ఆరు గ్రామాల్లోని చెరువుల్లో 19,600 చేపపిల్లలను వేసినట్లు తెలిపారు. ఈ చేప పిల్లలు ఆరు నెలల్లో అమ్మకానికి సరిపడా బరువు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో రైవాడ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ బొడ్డు తాతయ్యబాబు, పూడి నారాయణమూర్తి, కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకటరావు(నీలిమ), తర్రా శేషు, గ్రామ మత్స్యశాఖ సహాయకులు బి.అప్పలపాత్రుడు, కిరణ్మయి, నానాజీ పాల్గొన్నారు.

మహాలక్ష్మిదేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



దిమిలిలో దుర్గమ్మ సన్నిధిలో పూజలు

రాంబిల్లి: మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం మహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. అమ్మవారిని నూతన వస్త్రాలతో అలంకరించారు. మర్రిపాలెంలో అన్న సమారాధన జరిపారు.

PUBLIC NOTICE

On the Instructions of my Client Sri Kalidindi Satyanarayana Raju, I here by Inform and bring it to the notice of the public at large that the General Power of Attorney dated 4/9/2020 vide doc. no. 302/IV/2020 registered at the office of the sub-registrar, south zone, Hyderabad, executed by Sri Kalidindi Satyanarayana Raju, S/o. Late Appala Narasimha Raju, R/o. Hyderabad in favour of Sri Tamirala Babu Rao, S/o. Late Tamirala Appa Rao, R/o. Chemala palem Shivaru, Appannapalem Village, Atchutapuram Mandal, Anakapally District is hereby cancelled.

T.Sanjay Reddy, Advocate
H.No. 6-1-72, Sri Maha Lakshmi Meadows A-206, Lakdikapool, Hyd
Ph: 040 23240477, 8639360593

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు అయిన (1) మామిడి వరహా గణేశ్వరరావు, S/o. అప్పారావు మరియు (2) మామిడి బొర్ర వెంకట కుమార్, జన ఐయ్యపురి నివాసం డోర్‌నెం. 2-119/13, అన్నపూర్ణనగర్, గవర్నమెంట్ హాస్పిటల్, అగనంపూడి, పెదమదక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530013 కాపురస్తులు ఇచ్చిన బోగట్టా ప్రకారం వారు క్రింద తెలిపిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని సదరు ఆస్తికి యజమాని అయినటువంటి శ్రీమతి చింతలపాటి వైజయంతిమాల, W/o. Dr. మంతెన మురళీకృష్ణం రాజు, నివాసము డోర్ నెం. 50-1-59/3/1d ఫ్లాట్ నెం. 98, ASR నగర్, సీతమ్మధార, విశాఖపట్నం జిల్లా, సదరు డాక్యుమెంట్ నెం. 316/2006, ద Dt: 25-01-2006 మరియు చింతలపాటి వరలక్ష్మి, W/o. C.V. రమణ రాజు, నివాసము బ్లాక్ నెం. F, ఫ్లాట్ నెం. 301, వుడా అపార్ట్‌మెంట్, HB కాలనీ, విశాఖపట్నం, సదరు ఆస్తి డాక్యుమెంట్ నెం. 315/2006, ద Dt: 25-01-2006లో ఆస్తుల వారు అమ్మచూపగా నా క్లయింట్ కొనుగోలు చేయదలచినారు. కావున సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని కొనుగోలు చేయు విషయమై వేరెవరికైనా అభ్యంతరం గాని ఏవిధమైన లావాదేవీలు యున్నయెడల ఈ బహిరంగ ప్రకటనను నోటీసుగా భావించి నేటి నుండి 15 రోజులలోగా తమ అభ్యంతరములు స్వయముగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని తెలియజేసుకొనవలెను. లేని యెడల సదరు ఆస్తిని నిర్వివాదము లేనిదిగా భావించి కొనుగోలు చేయుదురని తెలియజేయడమైనది.

ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, యలమంచిలి సబ్‌డి, అచ్యుతాపురం మండలం, ఐరువాడ పంచాయితీ, ఐరువాడ గ్రామం, తాలూకా జిరాయితీ మెట్టు సర్వే నెం. 165/5,6, 168/1, 169ల్లో చేరిన భూమిని ఇండ్ల స్థలములుగా విభజించి డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారిచే LP No. 406/V రుగా అప్రోవల్ లే అవుట్ కాబడిన లే-అవుట్ ప్లాట్లు (VASVER SILVER ESTATE)లో గల **షెడ్యూల్ 1:** - ప్లాట్ నెం. 464రు, 266.666చ॥గ॥ ఖాళీ స్థలం నకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 463 స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం. 473 స్థలం, **పడమర:** ప్లాట్ నెం. 465 స్థలం, **ఉత్తరం:** యీ లే అవుట్ తా 33 అడుగుల వెడల్పు గల రోడ్ మరియు **షెడ్యూల్ 2:** - గా గల ప్లాట్ నెం. 463రు, 266.666చ॥గ॥ ఖాళీ స్థలంనకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 462 స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం. 474 స్థలం, **పడమర:** ప్లాట్ నెం. 464 స్థలం, **ఉత్తరం:** యీ లే అవుట్ తా 33 అడుగుల వెడల్పు గల రోడ్.

S.V.V. THRINADHA RAO, Advocate
D.No. 31-50-85, Kapujaggarajupeta, Vadlapudi (Post), Gajuwaka, Visakhapatnam-530046,
Cell: 9866060130, 8186887917

అగ్ని బాధితులకు నవ్య లయన్స్ క్లబ్ సాయం



అగ్ని బాధితులకు నగదు, నిత్యావసర సరకులు అందిస్తున్న సన్యాసిపాత్రుడు, క్లబ్ సభ్యులు

నర్సీపట్నం: గుండుపాల అగ్ని బాధితులకు నర్సీపట్నానికి చెందిన నవ్య లయన్స్‌క్లబ్ అండగా నిలిచింది. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధిత కుటుంబాలను క్లబ్ గౌరవ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, అధ్యక్షుడు జి.చంద్రరాజు, జోన్ చైర్మన్ చెరుకూరి ఇందిర, వెలగా నారాయణరావు, సభ్యులు కన్నబాబు, రామ్‌గోపాల్, పద్మనాభుని కన్నయ్యశెట్టి పరామర్శించారు. నెల రోజులకు సరిపడా బియ్యం, కిరాణా సామగ్రితో పాటు రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధితుల పరిస్థితిని చూసి క్లబ్ సభ్యులు ఇందిర, వెలగా నారాయణరావు ప్రతి నెలా రూ.2 వేలు అందిస్తామన్నారు. సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ గృహ నిర్మాణ సమయంలో మరింత ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సర్పంచ్ జోగి రామకృష్ణ పాల్గొన్నారు.